# 2011- రాశిఫలాలు

## మీనం

**జనవరి** ఈ మాసం ఒక మంచి సంకల్పంతో నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుభవం లేని విషయాలలో అనుభవాన్ని పెంచుకోవడానికి గాను జిజ్ఞాసను కనబరుస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. నిదానమే ప్రధానమన్న విధంగా నడచుకుంటారు. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. ఉపకరించే వర్గం అందుబాటులో ఉండటం వలన వెసలుబాటు లభిస్తుంది. గ్రహణ సంబంధిత జాగ్రత్తలు పాటించండి. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**ఫిబ్రవరి** ఈ మాసం చేపట్టిన పనులలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరిస్తారు. వివాదాస్పదమైన అంశాలలోనికి మిమ్మల్ని లాగబడే యత్నాలు జరుగుతాయి. ఋణాలు చేయకపోవడమే మంచిది. ఒక మంచి మిత్రుని సహకారం లభిస్తుంది. అర్థంలేని దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. చేసే పనులకు మీ ఊహలకు పొంతన ఉండదు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగినది. చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. ముందు చూపుతో వ్యవ హరించకపోవడం వలన వచ్చే నష్టాలు ఎలా ఉంటాయి అన్నది తెలుసుకోగలుగు తారు.

**మార్చి** ఈ మాసం ఆర్థిక వ్యవహారాలను నేర్పుగా సర్దుబాటు చేసుకోగలుగుతారు. మీలోని కృషి పట్టుదల అధికమవుతాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాక వాయిదా పద్ధతులలో పూర్తవుతాయి. వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించాలి. మధ్యవర్తిత్వాలు లాభించవు. శుభకార్య చర్చలు పురోగమనంలో ఉంటాయి. ఆశావహ దృక్పథాన్ని కలిగి ఉంటారు. మరుపు అధికంగా ఉంటుంది. జీవితభాగస్వామితో స్వల్పమైన విభేదాలను గ్రహస్థితి సూచిస్తోంది. కీలకమైన సమాచారాన్ని తెలుసుకుంటారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**ఏప్రిల్** ఈ మాసం వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే అవకాశాలు కలిసి వస్తాయి. చెల్లింపులకు గాను వత్తిడి అధికమవుతుంది. మీ గుడ్‌విల్‌ను ఋజువు చేసుకోవలసిన విధంగా ఓ సంఘటన చోటుచేసుకుంటుంది. పాత సమస్యలు కొత్తకోణంలో తారసపడతాయి. ప్రత్యర్థులను పరాజయం పాలు చేయాలనుకునే మీ ఆలోచనలు నామమాత్రంగా ఫలిస్తాయి. మీ ఆలోచనా ధోరణిలో కొత్త మార్పులు చోటు చేసుకుంటాయి. సంతాన పురోభివృద్ధిపైన దృష్టిని సారిస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండ చెప్పదగినది.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**<u>మే</u>** ఈ మాసం కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తి కాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. సన్నిహితుల సహాయంతో ముందుకు సాగుతారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన. జీవితభాగస్వామి ద్వారా ధన సహాయం పొందుతారు. మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి వ్యాపారాలు ప్రగతిపథంలో సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. రాజకీయ, కళా సాహిత్య రంగాల వారికి సన్మాన సత్కారాలు ఉంటాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**<u>జూన్</u>** ఈ మాసం కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు. నిత్యం హనుమాన్ చాలీసా పఠించడం వలన అనుకూల ఫలితాలు కలుగుతాయి. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. పాతబాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకుసాగుతారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభిస్తాయి. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**<u>జూలై</u>** ఈ మాసం ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. పాత మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ఇంటి యందు ధూపం వేయండి. గ్రహణ జాగ్రత్తలు పాటించండి.

**<u>ఆగస్టు</u>** ఈ మాసం చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. ఋణాలు కొంత వరకు తీరుస్తారు. పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. అందరిలోనూ ప్రత్యేక హోదాను కలిగి ఉండాలని తహతహలాడుతారు.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** ఈ మాసం నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్‌వంటి అంశాలు కలిసి వస్తాయి. తనఖాలను విడిపిస్తారు. గతంలో ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ అంచనాలకు విరుద్ధంగా ఒక వ్యవహారం జరుగుతుంది. అయితే ఇందువలన లాభనష్టాలు రెండూ ఉండక పోవడం వలన ఊపిరి పీల్చుకోగలుగుతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీ మనోభావాలు ఇతరులకు తెలియకుండా ఉండేవిధంగా నడవడికను సాగిస్తారు. వాహన యోగ సూచన. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం మీకు చెప్పదగినది.

**అక్టోబరు** ఈ మాసం ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. స్థిరాస్థి వివాదాలు పరిష్కారమ వుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం. తెల్లజిల్లేడు వినాయకున్ని సిద్ధగంధంతో పూజించడం చెప్పదగినది. చాపకింద నీరులా ప్రబలుతున్న శత్రువర్గాన్ని ఉపేక్షించరాదని గట్టి నిర్ణయానికి వస్తారు. అందుకు తగిన సన్నాహాలను కూడా చేస్తారు. ప్రకటనలు లాభిస్తాయి. మీ ఆలోచనా విధానంతో ఏకీభవించేవారు ఎక్కువగా ఉంటారు.

**నవంబరు** ఈమాసం పరిస్థితులకు అనుగుణంగా మీ అభిరుచులను మార్చుకోగలుగుతారు. ముఖ్యమైన పనులు సాఫీగా పూర్తి చేస్తారు. అవసరమైన సమాచారము కొరకు ధనమును, పాత పరిచయములను ఉపయోగిస్తారు. విదేశములకు సంబంధించిన యత్నములకు ఇతరుల పరపతిని నమ్ముకోవడం కన్నా స్వయం కృషి చేయడం ఉత్తమమని గ్రహించండి. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. దేవాలయసందర్శనం చేసుకుంటారు. గృహం కొనుగోలు వంటి అంశాలు కలిసి వస్తాయి. బహుమతులు, ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది.

**డిసెంబరు** ఈ మాసం నూతనంగా ప్రారంభించబోయే వ్యవహారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసు కుంటాయి. మీ ఆప్తులలో ఒక వర్గానికి ఆర్థిక సహాయాన్ని అందించవలసి వస్తుంది. మీకు మాట సహాయం కూడా చేయని వారిని ఏమీ అనకుండా వదిలి వేయడ్ మీ మంచితనమే అయినప్పటికీ దానిని ఎదుటి వారు చేతగాని తనంగా భావిస్తారు. ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు వహిస్తారు. వ్యక్తిగత కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. గ్రహణ జాగ్రత్తలు పాటించండి. నిత్యం అష్టమూలికా తైలంతో ఇష్టదైవం సన్నిధిలో దీపారాధన చేయండి.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved